




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం ,
అక్టోబర్ 27, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# స్వేచ్ఛా వాణిజ్యం బలోపేతం

- స్వేచ్ఛా విపణితో భారత్, ఆసియాన్ దేశాల ప్రజలకుఎంతో ప్రయోజనమని వ్యాఖ్య
- అమెరికా సుంకాల మోత వేళ ఆసియాన్‌తో బంధం బలోపేతంపై దృష్టి
- అంతర్జాతీయ సుస్థిరాభివృద్ధికి భారత్-ఆసియాన్ భాగస్వామ్యమే గట్టి పునాది
- ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని
- ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం సవాల్‌గా మారిందని ఆందోళన వ్యక్తంచేసిన మోదీ



న్యూఢిల్లీ: ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అన్ని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల సుత్తితో మోదుతున్న వేళ ఆసియాన్ దేశాలతో బంధంపై భారత్ దృష్టిసారించింది. ఆసియాన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం బలోపేతమే లక్ష్యంగా భారత్ ముందుకెళ్తుందని ప్రధాని మోదీ ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ప్రపంచ సుస్థిరతకు, ప్రగతికి భారత్%-%ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన పునాదిగా మారుతోందని మోదీ వ్యాఖ్యానించారు. మలేసియాలోని కౌలాలంపూర్ నగరంలో ఆదివారం ప్రారంభమైన ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం పెను ముప్పుగా పరిణమించిందని, దీనిని ఎదుర్కొనేందుకు అందరం సమైక్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని మోదీ అన్నారు. ఆసియాన్-ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్(ఏఐటీఐజీఏ)ను వీలైనంత త్వరగా సమీక్షించాలని మోదీ

(మిగతా 2వ పేజీలో)

# సెల్‌ఫోన్ స్నాచర్లు ముగ్గురు!



- మరో నిందితుడినీ పట్టుకున్న టాస్క్‌ఫోర్స్
- ఇతడి నుంచి ఏడు చోరీ సెల్‌ఫోన్లు స్వాధీనం
- మూడో నిందితుడి కోసం ముమ్మర గాలింపు
- చాదర్‌ఘాట్ ఫైరింగ్ ఉదంతంపై పూర్తి స్పష్టత
- డీసీపీ, గన్‌మ్యాన్‌లను పరామర్శించిన డీజీపీ

# తీమోర్‌కు సభ్యత్వం

- సమాఖ్య విస్తరణలో చోటు
- కౌలాలంపూర్‌లో ఆసియాన్ సమాఖ్య సమావేశాలు ప్రారంభం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా పలువురు దేశాధి నేతల రాక
- కాల్పుల విరమణ పొడిగింపునకు కాంబోడియా- థాయ్‌లాండ్ అంగీకారం

కౌలాలంపూర్: మలేసియా రాజధాని కౌలాలంపూర్ వేదికగా ఆదివారం ప్రారంభమైన ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య (ఆసియాన్) సమావేశంలో కీలక పరిణామాలు చోటు చేసుకు న్నాయి. 1990ల తర్వాత చేపట్టిన మొట్టమొదటి విస్తరణలో సమాఖ్య నూతన సభ్య దేశంగా తూర్పు తీమోర్ చేరింది. కాంబోడియా-థాయ్‌లాండ్‌ల మధ్య కాల్పుల విరమణను మరింతకాలం పొడిగించేందుకు ఉద్దేశించిన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. సమావేశ వేదికపై ఏర్పాటు చేసిన జెండాల్లో తూర్పు తీమోర్ లేదా తిమోర్ లెస్టే జెండాను కూడా చేర్చారు. తమ కల ఇప్పటికి నిజమైందని ఆ దేశ ప్రధానమంత్రి జనానా గుజ్మావో తెలిపారు. అదేవిధంగా, సమావేశానికి హాజరైన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమక్షంలో సరిహద్దు సమస్యపై కాల్పుల విరమణను మరికొంతకాలం పొడిగించేందుకు ఉద్దేశించిన ఒప్పందంపై కాంబోడియా%-% థాయ్‌లాండ్ ప్రధానులు హున్ మనెట్, అనుతిన్ చర్న్‌విరకుల్‌లు సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా బందీలుగా ఉన్న 18 మంది కాంబోడియా సైనికులను థాయ్‌లాండ్ విడిచిపెట్టాల్సి ఉంటుంది. అదేవిధంగా, సరిహద్దు ప్రాంతాల్లో ఇరు దేశాలు మోహరించిన భారీ ఆయుధాలను ఉపసంహరించుకుంటాయి. ఒప్పందంలోని అంశాల అమలును పర్యవేక్షించేందుకు ఆసి యాన్ తరఫున కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ ఒప్పందాన్ని సంయుక్త ప్రకటనగా కాంబోడియా, థాయ్ నేతలు పేర్కొనగా ట్రంప్..కౌలాలంపూర్



శాంతి ఒప్పందంగా దీనిని అభివర్ణించారు. ఈ రెండు దేశాలతోపాటు మలేసియాతోనూ తాము కీలక ఖనిజాలు సహా పలు ఆర్థిక ఒప్పందాలను కుదుర్చుకున్నామని చెప్పారు. ట్రంప్‌తోపాటు చైనా ప్రధాని లీ క్వియాంగ్, కెనడా ప్రధాని మార్క్ కార్నీ, జపాన్ నూతన ప్రధాని సనే తకాయిచీ, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డసిల్వా తదితర డజనుకు పైగా నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండు రోజులపాటు సాగే ఈ సమావేశాల్లో రష్యా, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, భారత్, జపాన్, చైనాల నుంచి వచ్చిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాలతో సభ్య దేశాలు ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశముంది.

## ట్రంప్-జిన్‌పింగ్ భేటీకి రంగం సిద్ధం

ఆధునిక సాంకేతికతకు అత్యంత కీలకమైన అరుదైన ఖనిజాల ఎగుమ తులపై చైనా నిషేధం విధించడం, వాటిని తొలగించకుంటే మరో 100 శాతం

(మిగతా 2వ పేజీలో)

# డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ వన్

### ఆ ఘనత కేసీఆర్ దక్కుతుంది: కేటీఆర్

- జహీరాబాద్ గురుకులం విద్యార్థులు 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించడంపై హర్షం
- మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి విద్యార్థులకు సన్మానం
- గురుకుల విద్యార్థులు కేసీఆర్ కల నిజం చేశారు: హరీశ్‌రావు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలోనే కాదు.. డాక్టర్లను ఉత్పత్తి చేయడంలోనూ నంబర్ వన్‌గా నిలుస్తుందని నిరూపించిందని, ఆ ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జహీరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో చదివి ఎంబీబీఎస్‌లో సీట్లు పొందిన మైనారిటీ గురుకుల విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పిల్లలు ప్రయోజకులైనప్పుడు తల్లిదండ్రులు చాలా సంతోషిస్తారని, ఈ విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడంలో కేసీఆర్ పాత్ర ఉన్నందుకు తాము ఎంతో సంతోషపడుతున్నామని చెప్పారు. ఒక్క జహీరాబాద్ నుంచి 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించారని, ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, సైంటిస్టులు అవుతున్నారని చెప్పారు. 'ఏ తల్లీతండ్రి అయినా ఆడపిల్లని చదివించడానికి కులమతాలని చూడరు. మంచి వసతులు కల్పిస్తే చదివిస్తారు'అని ఎప్పుడూ కేసీఆర్ అంటూ ఉండేవారని గుర్తుచేసుకున్నారు. అందుకు నిదర్శనంగా రైతు కుమార్తె, జర్నలిస్టు కుమార్తె, ఆటో డ్రైవర్ కుమార్తె ఎంబీబీఎస్ సీట్లు సాధించి ఈరోజు గర్వంగా మనముందు నిలబడ్డారని పేర్కొన్నారు. ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థులంతా

(మిగతా 2వ పేజీలో)



# ఎమ్మెల్యేలకూ డీసీసీ పదవులు

- డీసీసీ ఇచ్చినా రెండు పదవుల కిందికి రాదు
- మంత్రుల మధ్య వివాదం ముగిసిన అధ్యాయం
- పార్టీ లైన్ దాటితే హైకమాండ్ నిఘాలో ఉంటారు
- కేసీఆర్‌ను ఉద్యమ నేతగా గౌరవిస్తాం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌దే గెలుపు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపిక ఈ నెలాఖరు నాటికి పూర్తికావచ్చని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కొందరు ఎమ్మెల్యేలకు కూడా డీసీసీ పదవులు ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఆదివారం ఢిల్లీలో ఆయన విలేకరులతో చిట్‌చాట్ చేశారు. 'కాంగ్రెస్ పార్టీ కొన్ని సందర్భాల్లో నిక్కచ్చిగా ఉండదు. పార్టీలో రెండు పదవులు ఉండొద్దు అనే నిబంధన

(మిగతా 2వ పేజీలో)

# బస్సు ప్రమాద మృతదేహాల గుర్తింపు

### ::: కుటుంబ సభ్యులకు అప్పగింత



అలంపూర్, అక్టోబర్ 26 : కర్నూలు జిల్లా చిన్న టేకూరు శివారు 44వ జాతీ య రహదారిపై శుక్రవారం జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది అగ్నికి ఆహుతై న విషయం విదితమే. గుర్తుపట్టలేని స్థితి లో ఉన్న మృతదేహాల మాంసపు ముద్దలను.. వారి కుటుంబ సభ్యుల రక్త నమూనాలను సేకరించి డీఎన్ఏ పరీక్షల అనంతరం ఆదివారం వారివారి కుటుం బ సభ్యులకు అప్పగించారు. ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా చెక్కులను (మిగతా 2వ పేజీలో)

# నవంబర్ 08 న రామన్నపేటలో జరిగే సీఐటీయు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### కల్లూరి మల్లేశం సీఐటీయు జిల్లా కార్యదర్శి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 26 : నవంబర్ 08న రామన్నపేటలో జరిగే సీఐటీయు జిల్లా 4 వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున చౌటుప్పల్ మండలం, మల్కాపురం ఇండస్ట్రియల్ పార్కులో శ్రీ ఆందోల్ మైసమ్మ మినీ గూడ్స్ డ్రైవర్ సెండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయు ) జనరల్ బాడీ సమావేశం టాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి పాషా తో కలిసి మాట్లాడుతూ ఐక్యత – పోరాటం నినాదంతో ఆవిర్భవించిన సీఐటీయు అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం అని తెలియజేశారు. నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ కార్మికులకు నష్టం కలిగించే నూతన మోటర్ వాహన చట్టం 2019 ని తీసుకువచ్చిందని ఫలితంగా రవాణా రంగం నుంచి బలవంతంగా కార్మికులు నెట్టివేయబడతారని పాత కాలం పద్ధతిలో యజమాన్యాల పరిధిలో పనిచేసే కార్మికులుగా మిగిలిపోతారని తెలియజేశారు.మరోవైపు రోడ్డు ప్రమాదాల నివారణ పేరుతో రోడ్ ప్రమాదం జరిగిన సందర్భంగా ప్రమాద స్థలంలో డ్రైవర్ లేకుండా వెళ్లకూడదు అనే పేరుతో హిట్ అండ్ రన్ పేరుతో డ్రైవర్లను కఠినంగా శిక్షించే విధంగా భారతీయ న్యాయ సంహిత ( బి.ఎన్.ఎస్ ) సెక్షన్ 106 (1) (2) చట్టాన్ని తీసుకువచ్చి డ్రైవర్లను 7 లక్షల జరిమానా 10 సంవత్సరాల జైలు శిక్షను వేధించే విధంగా చట్టం తెచ్చిందని దీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు కార్మికుల పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను సజీవ సమాధి చేస్తుందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు.8 గంటల కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలు చేస్తూ లేబర్ కోడుల్లో పొందుపరిచారని రాష్ట్ర ప్రభుత్వం దానికి మద్దతుగా 282 జీవోను తీసుకొచ్చి 10 గంటల వరకు పని చేయాలని కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్య పోరాటాలకు సిద్ధం చేయడం కోసం ,కార్మికుల సమస్యలు చర్చించడం కోసం ,భవిష్యత్ పోరాటాల నిర్వహణ కోసం నవంబర్ 08 న రామన్నపేట లో జరిగే సిఐటియు జిల్లా మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జొన్నకంటి దేవయ్య , ట్రాన్స్పోర్ట్ నాయకులు స్వామి గౌడ్ జావిద్ ,స్థానిక యూనియన్ అధ్యక్ష ,కార్యదర్శులు యాదగిరి లింగస్వామి నాయకులు గురువయ్య మహబూబ్, సురేందర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు..

# నవంబర్ 1న లక్ష లాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ

### డప్పు మల్లికార్జున్ మాదిగ ఎంఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ అక్టోబర్ 26.... సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ ఆర్యనగర్ కమ్యూనిటీ హాల్లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్యనాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు.భారతదేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరగడమంటే భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని, ఎన్నో కేసులను సుమోటోగా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు, న్యాయవ్యవస్థకు ఈ దాడి కనిపించలేదా అని ఎంఎస్ పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ ప్రశ్నించారు. ఎమ్మెస్ పి సికింద్రాబాద్ కో -ఇంచార్జ్ చెండేటి వేణుగోపాల్ మాదిగ అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డప్పు మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ పై దాడి హేయమైన చర్య అన్నారు. ఈ సంఘటన జరిగి 20 రోజులు గడు స్తున్నా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం ఎంత వరకు సబుబు అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని వాపోయారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.... నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి. అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జితో విచారణ జరిపించి, దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. చీఫ్ జస్టిస్ పై దాడిని నిరసిస్తూ, న్యాయాన్ని కోరుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో నవంబర్ 1న లక్ష లాది మందితో ఛలో హైదరాబాద్ 4పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహినిస్తున్నట్లు ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని రేపటినుండి సికింద్రాబాద్ నియోజకవర్గ డివిజన్ మరియు బస్తీ సదస్సులు నిర్వహించి సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి నవంబర్ 1న లక్షల మందితో జరుగు ఆత్మగౌరవ ర్యాలీకి వేలాది సంఖ్యలో తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి నాయకులు నాచారం బలరాం మాదిగ, గోనె శ్రీనివాస్ మాదిగ, బాబురావు మాదిగ, దావ శివప్రసాద్ మాదిగ, చల్లగూడెం దేవేందర్ మాదిగ, బలుగుల మహేష్ మాదిగ, జగదీష్ మాదిగ, రాపోలు సురేష్ మాదిగ, కుమార్ షాన్ మాదిగ, నాయకురాలు సూరారం సుజాత మాదిగ, అనసూయ మాదిగ, శేఖర్ మాదిగ, నర్సింగ్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, బస్తీ వాస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ స్నాచర్లు ముగ్గురు!

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఉన్న చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్స్‌లో శనివారం సాయంత్రం చోటు చేసుకున్న కాల్పుల ఉదంతంపై పూర్తి స్పష్టత వచ్చింది . సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడిన స్నాచర్లు ముగ్గురిగా, వీళ్లు ఆటోలో వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో తూటాలు దిగిన అన్సారీ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా... మరో నిందితుడు అలీని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పరారీలో ఉన్న మూడో నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో పాటు నేరానికి వినియోగించిన ఆటోను స్వాధీనం చేసుకోవడానికి ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. మరోపక్క ఈ ఉదంతంపై కేసు నమోదు చేసుకున్న సుల్తాన్‌బజార్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సోమాజీగూడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డీసీపీ ఎస్.చైతన్యకుమార్‌తో పాటు గన్‌మ్యాన్ వీఎస్‌ఎన్ మూర్తిని డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి, నగర కొత్వాల్ విశ్వనాథ్ చన్నప్ప సజ్జనర్ ఆదివారం పరామర్శించారు.

**ఆగస్టు నుంచి ఔట్ ఆఫ్ వ్యూ...**

కాలాపత్తర్ పోలీసుస్టేషన్‌లో రౌడీషిటర్‌గా ఉన్న కామాటిపుర వాసి మహ్మద్ ఒమర్ అన్సారీ ఈ ఏడాది ఏప్రిల్‌లో జైలు నుంచి విడుదలయ్యాడు. ఇలాంటి అసాంఘికశక్తులు ప్రతి నెలా నిర్ణీత తేదీల్లో స్థానిక పోలీసుస్టేషన్‌లో హాజరవ్వాల్సి ఉంటుంది. అలా కాకుంటే వాళ్లు ఔట్ ఆఫ్ వ్యూగా ఉన్నట్లు పరిగణిస్తారు. ఏప్రిల్‌లో జైలు నుంచి బయటకు వచ్చిన అన్సారీ జూలై వరకు కాలాపత్తర్ ఠాణాలో హాజరయ్యాడు. ఆగస్టు నుంచి ఔట్ ఆఫ్ వ్యూలోకి వెళ్లిపోయాడు. వృత్తిరీత్యా ఆటోడ్రైవర్ అయిన ఇతగాడు ఇటీవల కాలంలో మరో ఇద్దరితో కలిసి ముఠా కట్టాడు. ఈ త్రయం ఆటోలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ సెల్‌ఫోన్ స్నాచింగ్స్‌కు పాల్పడుతోంది. సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా ఉన్న ఎస్.చైతన్యకుమార్ శనివారం మధ్యాహ్నం బషీర్‌బాగ్‌లోని ఓల్డ్ కమిషనరేట్‌కు వచ్చారు. అక్కడి నగర నేర పరిశోధన విభాగం (సీసీఎస్) కార్యాలయంలో అదనపు సీపీ ఎం.శ్రీనివాసులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో సీసీఎస్ నుంచి సైదాబాద్‌లో ఉన్న తన కార్యాలయానికి అధికారిక వాహనంలో బయలుదేరారు.

**గన్‌మ్యాన్‌ను తోసి పారిపోయిన అన్సారీ...**

తనను గట్టిగా పట్టుకున్న మూర్తితో పాటు డీసీపీనీ తోసేసిన అన్సారీ అక్కడ నుంచి పరిగెత్తాడు. ఈ ప్రయత్నంలో అతడి చొక్కా చిరిగిపోయింది. కింద



పడిపోయిన మూర్తి, చైతన్య కుమార్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. గన్‌మ్యాన్‌కు సంబంధించిన 0.9 ఎంఎం పిస్టల్ కూడా కింద పడిపోయింది. ఆ విషయం గుర్తించి దాన్ని తన ఆధీనంలోకి తీసుకున్న డీసీపీ నిందితుడు అన్సారీ, తన గన్‌మ్యాన్ వెళ్లిన మార్గంలో విక్టోరియా ప్లే గ్రౌండ్స్ వైపు పరిగెత్తారు. ఆ సమీపంలోని ఓ సందులోకి వెళ్లిన అన్సారీ ఓ ఇంటికి బయట నుంచి మెట్లు ఉండటాన్ని గమనించారు. అతగాడు వాటి ద్వారా ఆ ఆ భవనం రెండో అంతస్తులోకి చేరుకున్నాడు. మూర్తి, డీసీపీ సైతం అతడి వెనకాలే అక్కడకు వెళ్లాడు. అన్సారీ అక్కడ నుంచి పక్క భవనం టెర్రాస్ పైకి దూకగా... గన్‌మ్యాన్ సైతం దూకేశాడు. డీసీపీ చైతన్యకుమార్ కిందికి దిగి మరో మార్గంలో అక్కడకు చేరుకోవడానికి వెనుదిరిగారు. తన వెంట పడుతున్న గన్‌మ్యాన్‌ను చూసిన అన్సారీ ప్యాంటు జేబులో దాచుకున్న కత్తిని తీసి హత్యాయత్నం చేశాడు.

**గన్‌మ్యాన్‌ను రక్షించేందుకే కాల్పులు...**

ఇది గమనించిన మూర్తి తనను రక్షించాలంటూ డీసీపీని ఉద్దేశించి 'సార్ సార్' అంటూ గట్టిగా అరిచాడు. ఈ అరుపులు విన్న డీసీపీ వెనక్కు తిరిగి చూసే సమయానికి అన్సారీ కత్తితో మూర్తిపై దాడికి సిద్ధమయ్యాడు. అతడిని రక్షించడంతో పాటు అన్సారీ ప్రాణాలకు ముప్పు ఉండకూడదనే ఉద్దేశంతో చైతన్యకుమార్ స్పందించారు. తన చేతిలో ఉన్న పిస్టల్‌తో అన్సారీ శరీరం దిగువ భాగంలో కాల్చారు. ఆ తూటా తనకు తగిలినా ఆగని అన్సారీ హత్యాయత్నం కొనసాగించాడు. దీంతో డీసీపీ అతడి పైకి మరో తూటా కాల్చాల్సి వచ్చింది. ఇలా రెండు తూటాలు తగిలిన అన్సారీ ఆ టెర్రాస్ పై నుంచి రోడ్డు పైకి దూకి, అక్కడ నుంచి విక్టోరియా ప్లేగ్రౌండ్స్‌లోకి వెళ్లి పడిపోయాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇతడి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. డీసీపీ ఫిర్యాదు మేరకు బీఎన్‌ఎస్‌లోని 304, 109, 132 సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకున్న సుల్తాన్‌బజార్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఐపీ ధర్మారావు దర్యాప్తు చేపట్టారు. పారిపోయిన మరో ఇద్దరి కోసం గాలించిన టాస్క్‌ఫోర్స్ బృందాలు ఓ నిందితుడు అలీని ఆదివారం పట్టుకుని ఏడు చోరీ సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మూడో నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

**డీసీపీకి డ్రైవర్ సందీప్ సమాచారం**

ఆ సమయంలో డీసీపీ వాహనంలో ఆయన డ్రైవర్ పి.సందీప్‌తో పాటు గన్‌మ్యాన్ వీఎస్‌ఎన్ మూర్తి ఉన్నారు. సాయంత్రం 4.50 గంటల సమయంలో వీరి వాహనం చాదర్‌ఘాట్ చౌరస్తా సమీపంలోని ఇసామియా బజార్ వరకు వెళ్లింది. ఆ సమయంలో ఓ ఆటోలో (నెం.9395) వచ్చిన ముగ్గురు ఓ వ్యక్తి సెల్‌ఫోన్ తస్కరించి పారిపోవడాన్ని డ్రైవర్ సందీప్ చూశారు. ఆయన ఈ విషయాన్ని డీసీపీ దృష్టికి తీసుకువెళ్లడంతో సదరు ఆటోను వెంబడించాల్సిందిగా చైతన్యకుమార్ స్పష్టం చేశారు. చాదర్‌ఘాట్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీ కారణంగా స్నాచర్ల ఆటో ఆగిపోయింది. ఈ విషయం గుర్తించిన సందీప్ అదే విషయాన్ని డీసీపీకి చెప్పారు. వాహనం దిగి వెళ్లి, ఆటోలోని వారిని పట్టుకోవాల్సిందిగా తన గన్‌మ్యాన్ మూర్తిని చైతన్యకుమార్ ఆదేశించారు. తక్షణం రంగంలోకి దిగిన మూర్తి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నాడు. అదే సమయంలో డీసీపీ కూడా అక్కడకు చేరుకున్నారు. యూనిఫాంలో ఉన్న డీసీపీని చూసిన మిగిలిన ఇద్దరు స్నాచర్లు ఆటోలో అక్కడ నుంచి ఉడాయించారు.



# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 25 : జగిత్యాల పట్టణం చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 24.10.2025, కార్తీక మాసం, శుక్ల పక్షం, శుక్రవారం తదియ పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహూకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, శ్వేత, లక్ష్మి, భీమేశ్వరి, గంగమ్మ, యశోద, అర్చకులు శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.



# అరుంధతీయ బంధు సేవా మండలి దసరా మిలాప్ లో పాల్గొన్న స్వేరోస్ నగర్ కార్యదర్శి కుమార్ షాను మాదిగ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 26.....అరుంధతీయ బంధు సేవా మండలి ఆధ్వర్యంలో ఆదివారం మున్నూరుకాపు భవన్లో నిర్వహించిన 43వ వార్షికోత్సవ దసరా మిలాప్ లో తార్నాక ఢివిజన్ కు చెందిన పలువురు స్వేరోస్ నాయకులు పాల్గొన్నారు. శాంతినగర్, ఆర్యనగర్, సీబిఎన్ నగర్ నుంచి పలువురు నాయకులు వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను మాదిగ నేతృత్వంలో రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనరసింహను మర్యాదపూర్వకంగా కలిసారు. పూలే బొకెతో, శాలువాతో ఘనంగా మంత్రిని సన్మానించారు. అనంతరం కుమార్ షాను మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనరసింహ నాయకత్వంలో గత ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ సబ్లనను సాధించారనీ. ప్రత్యేక తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను సాధించారనీ పేర్కొన్నారు. అశోక్, వేణు, భాస్కర్, పవన్, ప్రశాంత్, విక్కి తదితరులున్నారు.



### కార్యకర్త కూతురి వివాహ మహోత్సవంలో

# పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

### కార్యకర్త కూతురి వివాహ మహోత్సవంలో అన్ని తానై నిలిచిన కర్నే

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త, పార్టీకి కర్నే ప్రభాకర్ నాయకత్వానికి,అనేక ఏళ్లుగా సేవలందిస్తున్న పేరె రమేష్ కుమార్తె వివాహానికి అన్ని తానై అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, వివాహ ఏర్పాట్లు,అతిథుల ఆతిథ్యం,వేదిక అలంకరణ వంటి అన్ని అంశాలను స్వయంగా పర్యవేక్షించి, తన సొంత నిధులతో ఏర్పాటు చేయించాడు. వివాహ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, పెళ్లి వేడుకకు హాజరైన స్థానిక నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ గారి సహాయస్ఫూర్తిని ప్రశంసించారు, పేరె రమేష్ కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# ఢిల్లీలో యువతిపై వేధింపులు.. యాసిడ్ దాడి

న్యూఢిల్లీ: ఢిల్లీలోని అశోక్ విహార్ ప్రాంతంలో ఆదివారం ఓ మహిళపై యాసిడ్ దాడి జరిగింది. ముకుంద్‌పూర్‌కు చెందిన ఓ యువతి ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ సెకండియర్ చదువుకుంటోంది. ఆదివారం అదనపు క్లాసులని కాలేజీ వైపు నడిచి వెళ్తున్న ఆమెను అదే ప్రాంతానికి చెందిన జితేందర్ బైక్‌పై ఇషాన్, అర్మాన్ అనే మరో ఇద్దరితో కలిసి వచ్చి అడ్డగించాడు. ఇషాన్ ఇచ్చిన బాటిల్‌ను ఓపెన్ చేసిన అర్మాన్ అందులోని యాసిడ్‌ను యువతి ముఖంపై చల్లాడు. రక్షణగా అడ్డు పెట్టుకున్న రెండు చేతులపై యాసిడ్ పడి తీవ్రగాయాలయ్యాయి. అనంతరం ముగ్గురూ అక్కడి నుంచి బైక్‌పై పరార య్యారు. అనంతరం కుటుంబీలకు సాయంతో బాధితురాలు ఆస్పత్రికి చేరుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కొంతకాలంగా బాధితురాలిని జితే ందర్ వేధింపులకు గురి చేస్తున్నాడు. నెల రోజు ల క్రితం ఇద్దరి మధ్య తీవ్ర వివాదం జరిగింది. అప్పటి నుంచి వేధింపులు తీవ్రతర మయ్యాయి. ఈ మేరకు బాధితురాలి నుంచి వివరాలు సేకరించిన పోలీసులు యాసిడ్ చల్లినందుకు నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సీసీ ఫుటేజీ సాయంతో వారిని పట్టుకు నేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

# రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

కాప్రా,వార్తా మిర్రర్,అక్టోబర్ 26: రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో న్యూ ఇంద్రనగర్ కాప్రా మండల్ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో గత మూడు నెలలుగా ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేశారు. శిక్షణ తీసుకున్న 30 మహిళలందరికీ ఉచిత కుట్టు మిషన్లు, శిక్షణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ. వినోద్ కంటెస్టెడ్ కార్పొరేటర్ , లింగాల హరీష్ అడ్వకేట్, రంగు వెంకటేష్, సోమేశ్వర్, న్యూ ఇంద్రనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రెజరర్, శ్రవణ్ కుమార్ గౌడ్, మల్లేష్,రైస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఫౌండర్ మొగుళ్ళ అమరేందర్ గౌడ్ ,నరేష్ కుమార్ రెడ్డి , శ్వేత, సంస్థ కోఆర్డినేటర్ సౌజన్య, గ్రామ ప్రతినిధులు కుట్టుమిషన్ మిషన్ శిక్షకురాలు శ్రీమతి పబ్బతి అనురాధ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి మహిళ తను నేర్చుకున్న శిక్షణతో, ఉపాధి పెంచుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని, ప్రతి మహిళ తన కాళ్లమీద తాను నిలబడాలని,ప్రతి ఒక్కరూ మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలని కోరారు. రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేర్చుకున్నటువంటి మహిళలందరూ స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా నిలబడాలని, కుట్టు శిక్షణ లో ఫ్యాషన్ డిజైనింగ్ నేర్చుకొని మరింత అభివృద్ధి చెందాలని, పిల్లలకు చక్కటి విద్య అందించి, మంచి భవిష్యత్తు అందజేయాలని కోరారు. సంస్థ నిర్వాహకులు మొగుళ్ళ అమరేందర్ గౌడ్ మాట్లాడుతూ రైస్ సంస్థను 2009 లో ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు నివసిస్తున్న అటువంటి పట్టణాలలో విద్య, జీవనోపాది, వ్యవసాయం మరియు



వైద్యం , ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, ఇప్పటివరకు 640 మందికి కుట్టు మిషన్లు అందజేశామని తెలియజేశారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలు మాట్లాడుతూ మాకు అందించినటువంటి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా నిలబడగలమని,మా సొంత కాళ్ళ మీద మేము నిలబడతామని,ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన రైస్ స్వచ్ఛంద సంస్థ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయాలకతీతంగా కాలనీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,వార్త మిర్రర్, అక్టోబర్ 26: కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాల సభ్యులు రాజకీయాలకతీతంగా సమిష్టిగా కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల అప్పుడే రాజకీయాల ప్రస్తావన ఉండాలే తప్ప మిగిలిన సమయంలో కాలనీల అభివృద్ధికి సంక్షేమ సంఘాలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాండాల శివకుమార్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్, సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి తదితరులు ప్రసంగించారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.వి. నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాటేపల్లి శివారెడ్డి, ఉపాధ్యక్షులు పి. వెంకట కృష్ణారెడ్డి, రమణ నాయక్, సంయుక్త కార్యదర్శులు ఎన్. వెంకట్రావు, టి. వెంకటేష్, కోశాధికారిగా ఎ. వెంకటేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు



యావాపురం రవి, వెంకట్రాంరెడ్డి, కనకరాజు గౌడ్, దాసరి కనకయ్య, భాస్కర్ పటేల్, గంప కృష్ణ గుప్త, వెంకటేష్ నాయక్, కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంత అధ్యక్షులు యాదయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు రాఘవరెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, మహేందర్ వెంకటరమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి దీక్షను విజయవంతం చేయండి... బీసీ స్టూడెంట్స్ జేఏసీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 26.....ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలోజేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో నవంబర్ 4 నుంచి 8 వరకు బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బీసీ విద్యార్థి దీక్షకు సంబంధించిన పోస్టర్లను జేఏసీ గౌరవ అధ్యక్షులు, సలహాదారులు డా.జంపాల రాజేష్, వలిగొండ నర్సింహ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ ఆయన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద నవంబర్ 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు బీసీ స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బీసీ విద్యార్థి దీక్షను బీసీల్లో ఉన్న మేధావులు యువత విద్యార్థులు సబ్బండ వర్గాలు విచ్చేసి విజయవంతం చేయాలని అదేవిధంగా దీక్ష కూర్చున్నటువంటి విద్యార్థులకు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ను కేంద్రం వెంటనే పార్లమెంట్ అమలు పరిచి, రాజ్యాంగం సవరణ చేసి 9 వ షెడ్యూల్ లో పెట్టాలి అని వారు డిమాండ్ చేశారు. బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ విషయంలో అడ్డుపడుతున్న వ్యక్తులకు మేము ఒకటే సూచిస్తున్నామని మాకు రావాల్సిన వాటాను మాకు విడుదల చేయకపోతే భవిష్యత్తులో మా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు ఇవ్వకుంటే భవిష్యత్తులో విద్యార్థులందరినీ కలుపుకొని బీసీ ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేసి ఎవరు అయితే బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న దుష్ట ద్రోహుల ఇండ్లు, కార్యాలయాలు ముట్టడి చేసి బయటికి వెళ్లకుండా చేస్తామని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ



కేంద్రంగా బీసీ స్టూడెంట్ జేఏసీ నిర్వహిస్తున్న విద్యార్థి దీక్షను సబ్బండ వర్గాలు, అన్ని సామాజిక విద్యార్థి సంఘాలు, బహుజన మేధావులు, బీసీ విద్యార్థి సంఘాలు మద్దతుదారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రంగసాయి బట్టు, మొలుగురి బచ్చయ్య,బీసీ స్టూడెంట్స్ జేఏసీ వైస్ చైర్మన్, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు వెంకట్, మామిడాల రవి కుమార్,, కోల శేఖర్, వెంబటి అబిలాష్,అధికారం ప్రతినిధి లు కదారి రమేష్, నూకల మధు, ప్రణయ్ భాస్కర్, శ్రీధర్ యాదవ్, సంతోష్, లింగేష్,శివ, కార్తీక్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు తేజస్విని,శ్రీకాంత్ లను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి

చండూరు వార్త మిర్రర్ ప్రతినిధి చండూరు మున్సిపల్ కేంద్రంలోని శీల అనసూయ గార్డెన్స్ లో ఆదివారం బిజెపి నాయకులు తీరందాసు శ్రీను సుధా, కుమార్తె తేజస్విని, కుమారుడు శ్రీకాంత్ నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అదేవిధంగా గోకుల్ కన్వర్షన్ హాల్ లో జరిగిన బిజెపి నాయకులు రావిరాల ఓంకారం, కల్పన కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, మండల బిజెపి అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, జిల్లా పార్టీ నాయకులు అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, తిరందాసు శ్రీను, తిరందాసు దామోదర్, కోమటి ఓంకారం, పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్, దుస్స గణేష్, నరాల ఆంజనేయులు బూత్ అధ్యక్షులు మల్లెకేడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజల సమక్షంలో సర్పంచ్‌గా ఏకగ్రీవ నిర్ణయం



కల్వకుర్తి అక్టోబర్ 26 మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం వెంకటాపూర్ తండాకు చెందిన ఇస్లావత్ శంకర్ నాయక్‌ను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎంపిక చేశారు. బుధవారం గ్రామ ప్రజల సమక్షంలో ఇస్లావత్ శంకర్ నాయక్ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తిగా పేరుగాంచారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరితో స్నేహపూర్వకంగా మెలిగి, గ్రామ సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండేవారు. ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వామ్యమవుతూ, ప్రతి ఒక్కరికి అండగా నిలిచిన ఆయనకు గ్రామస్థులు అపారమైన విశ్వాసం ఉంచారు.గ్రామంలో శుభ్రత కార్యక్రమాలు, పేద కుటుంబాలకు సహాయాలు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫార్ములు అందించడం వంటి సేవా కార్యక్రమాలు ఆయన సొంతంగా చేపట్టారు. కోవిడ్ సమయంలో ప్రజలకు అవగాహన కల్పించడం, అవసరమైన సహాయం అందించడం వంటి సందర్భాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొనేవారు గ్రామ అభివృద్ధి, ప్రజల ఐక్యత నా ప్రధాన లక్ష్యం అంటు అందరితో కలిసి తండా అభివృద్ధి దిశగా కృషి చేస్తున్న వ్యక్తి శంకర్ నాయక్ గ్రామ ప్రజలు ఆయన నాయకత్వం పై నమ్మకం వ్యక్తం చేస్తూ, "శంకర్ నాయక్ మా అందరి మనిషి మా తండా అభివృద్ధి దిశలో ఆయన నాయకత్వం గొప్ప మార్పు తీసుకొస్తుంది" అని పేర్కొన్నారు.

### మతిస్థిమితం లేక ఇంటి నుంచి వెళ్ళిపోయాడు

## ఆచూకీ తెలిసినవారు తెలియజేయండి



మిర్యాలగూడ , అక్టోబర్ 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న బొడ్డు వెంకటేశ్వర్లు కనిపించడం లేదని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఈ. సైదిరెడ్డి ఆదివారం తెలిపారు. అతనికి మతిస్థిమితం సరిగా లేదు. ఈ నెల 25న ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళినాడు. అలా వెళ్ళిన వ్యక్తి ఇప్పటివరకు తిరిగి రాలేదు. వారి కుటుంబ సభ్యులు బంధువుల, స్నేహితుల, తెలిసిన వారి వద్ద వెతికిన అతని ఆచూకీ లభించలేదు దాంతో అతని కుమారుడు బొడ్డు నిఖిల్ మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారని ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి బయటకు వెళ్లేటప్పుడు గోధుమ రంగు గళ్ళ చొక్కా, నీలిరంగు పాయింట్ ధరించి, ఎత్తు 5 అడుగుల 7 అంగుళాలు, చామనఛాయ రంగులో ఉంటాడు. బరువు 70 కేజీల వరకు ఉంటాడు. ఈ పోలికలతో ఉన్న వ్యక్తిని ఎప్పుడైనా చూసిన అతని ఆచూకీ తెలిసిన వారు వెంటనే మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో తెలపాలని కోరారు. ఆచూకీ తెలిసినవారు ఫోన్ నెంబర్లు. 9014555290, ఎస్ఐ 7995629372 సంప్రదించాలన్నారు.

## రామాజిపేటలో వివాహిత ఆత్మహత్య



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 26 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన దొడిమెళ్ళ మనోజ భర్త సుధాకర్ 27 సంవత్సరాలు కులం యాదవ అనునామేకు 9 సంవత్సరాల క్రితం రామాజీపేట గ్రామానికి చెందిన దొడిమెళ్ళ సుధాకర్ అనునతనితో వివాహం జరుగగా, ప్రస్తుతం ముగ్గురు పిల్లలు కలరు. తేదీ 25 10 2025 రోజున సుమారు రాత్రి 9:30 గంటల సమయంలో తన భర్త మార్కెట్ నుంచి తిరిగి వచ్చేసరికి కూర వండకపోవడంతో ఎందుకు వండలేదని అడిగినందుకు అలిగి బెడ్రూంలోకి వెళ్లి గడివేసుకొని ఉండగా భర్త తలుపు కొట్టినా కూడా తీకపోవడంతో గ్రామస్తుల సహాయంతో కలిసి తలుపుని గొడ్డలితో పగలగొట్టి చూడగా బెడ్ రూమ్ లోని సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని కనిపించింది. ఉరి నుంచి తీసి చూడగా చనిపోయినది అప్పటికే మరణించింది. దొడుమెల్లి మనోజ చిన్నప్పట్నుంచి గారాబంగా పెరిగినదని చిన్న పిల్ల మనస్తత్వమని తన భర్త ఎందుకు కూర ఎందుకు వండలేదని అడిగినందుకే మనస్థాపం చెంది జీవితంపై విరక్తితో ఇంట్లో గల సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది అని మృతురాలి తల్లి అయిన ముద్దం వెంకటి, వయస్సు 48 సంవత్సరాలు, భూపతిపూర్ గ్రామం అనునామె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఎస్ఐ సుధీర్ రావు తెలిపినారు.



## సిల్వర్ క్రేస్ట్ ఆధ్వర్యంలో న్యాయవాది సుంకర నరేష్ కు ఘనంగా సన్మానం

కాప్రా, వార్త మిర్రర్, అక్టోబర్ 26 :కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ జనప్రియ సిల్వర్ క్రెస్ట్ లోని దాదాపు 800 మంది ఎన్నో ఏళ్లుగా సరిహద్దులోని శివ సాయి ఎన్ క్లేవ్ నుండి జనప్రియ సిల్వర్ క్రెస్ట్ మీదుగా పారుతున్న డ్రైనేజీ వల్ల రోగాలు బారిన పడుతున్నామని, డ్రైనేజీ నిర్మించి సమస్యకు పరిష్కారం చూపించాలని జనప్రియ సిల్వర్ క్రెస్ట్ వాసులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్న లాభం లేకుండా పోయింది. దీంతో సదరు సమస్యను హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ సామాజిక కోణంతో సమస్యకు పరిష్కారం చూపించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై హైకోర్టులో కేసు వేసి రెండు వారాల్లోపు సమస్యకు పరిష్కారం చూపించాలని ఆదేశాలు ఇచ్చిన సంగతి విదితమే. హైకోర్టు ఆదేశాలతో ఆదివారం జలమండలి అధికారులు ప్రిసిషన్ క్లీనింగ్ వెహికల్ తో పనులు మొదలు పెట్టారు. సిల్వర్ క్రెస్ట్ కాలనీ వాసులు, సభ్యులు ఇంతటి విజయానికి కారణమైన హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ ను ఘనంగా సత్కరించారు.



## స్నేహితుని కుమార్తె వివాహానికి అండగా నిలిచిన స్నేహితులను అభినందించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

### 1996 - 97 బ్యాచ్ ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు రావాలి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పేరె రమేష్ కుమార్తె వివాహానికి తన బాల్య స్నేహితులంతా కలిసి స్నేహితుని కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం అందించాలనే నిర్ణయం అభినందనీయమని, స్నేహితుడికి సహాయం చేయడం అంటే అతని మనసు, అతని ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు, మిత్రుని కూతురు వివాహ ఖర్చులో భాగంగా తన మిత్రుని కీ 70 వేల రూపాయలు అందించడం అర్హనీయమని అన్నారు మీ బ్యాచ్ ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు రావాలి మిత్రులకు సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలని తెలిపారు, అనంతరం 1996- 97 ( పదవ తరగతి) బ్యాచ్ స్నేహితులంతా కలసి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ని సన్మానించారు



## చిన్న నాటి మిత్రుని కూతురు మౌన్యశ్రీ పేరుపై10.4500/ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసిన ఎస్ ఎస్ సి 1994-95 బ్యాచ్ కి చెందిన స్నేహ బంధం మిత్రులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన రాపోలు రాజేష్ ఇటీవల మృతి చెందగా నారాయణపూర్ జడ్పీహెచ్ఎస్ ఎస్ ఎస్ సి 1994 -95 బ్యాచ్ స్నేహబంధం మిత్రులుచిన్ననాటి మిత్రుడు రాపోలు రాజేష్ కుటుంబానికి ఆదివారం రోజున మిత్రులు అందరు కలిసి 10.4500/రూపాయలు రాజేష్ కూతురు మౌన్యశ్రీ పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది, రాజేష్ నివాసనికి వెళ్లి వారి కుటుంబానికి పరామర్శించి, పాస్ బుక్ ను అందజేశారు, ఈ కార్యక్రమం లో తోటి మిత్రులు పున్న%శ్రీ%యాదగిరి, పొట్ట సత్తయ్య గౌడ్, సురుకంటి రాజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వందనపు నాగేష్, సీనియర్ పాత్రికేయులు బద్దుల మల్లేష్ యాదవ్, వీరమల్ల అంజయ్య గౌడ్( స్టేట్ రౌడీ) పిన్నింటి రామిరెడ్డి, పోలోజు వెంకటాచారి, ఈదులకంటి కైలాసం గౌడ్, కొండ్రు మహేష్,సురపల్లి శ్రీనివాస్, శానాజ్ బేగం తదితర చిన్న నాటి మిత్రులు పాల్గొన్నారు



## పేరే వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్ కె ఆర్ సి గార్డెన్ లో సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పేరే రమేష్- సరిత ల కుమార్తె అలేఖ్య- అభిలాష్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, నీళ్ల శ్రీధర్ గౌడ్, హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్, ఢిల్లీ వెంకటేష్ గౌడ్, దోర్నాల శ్రీధర్, సురపల్లి వెంకటేష్, తెలంగాణ బిక్షం, సుధాకర్ చారి, శ్రీధర్ రాజు, తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు



## స్నేహితుడు కూతురు పెళ్లికి ఆసరాగా నిలిచిన ఎస్ ఎస్ సి 1996-97 బ్యాచ్ స్నేహితులు

### పెండ్లిలో మిత్రుడి 70 వేల రూపాయల సామూహిక సహాయం.!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బిటిఆర్ఎస్ సీనియర్ నాయకులు పేరా రమేష్ - సరితల కుమార్తె అలేఖ్య వివాహానికి ఎస్ ఎస్ సి 1996- 97 బ్యాచ్ మిత్రులు 70 వేల రూపాయలు కె ఆర్ సి గార్డెన్ లో జరిగిన వివాహంలో మిత్రుడికి సామూహిక సహాయాన్ని అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మా మిత్రుడు పేరే రమేష్ ఆర్థిక ఇబ్బందులతో ఉండడం తెలుసుకున్న మేము తన కూతురు వివాహానికి మిత్రుడికి సహాయ పడాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. మా వంతు బాధ్యతగా పెండ్లిలో మా మిత్రుడు పేరా రమేష్ కు 70 వేల రూపాయలు అందించామని తెలిపారు



## పంచమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 26

ఆదివారం భానువాసరే కార్తీక మాసం శుక్ల పక్షం పంచమి పర్వదినం సందర్భంగా జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజంగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, వోడ్నాల శ్రీనివాస్, లత, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి, స్వాతి, పెద్ది శ్రీనివాస్, చెన్నూరి శ్రీధర్, దుంపేటి దేవదాసు, సరోజన, లక్ష్మి, సరిత, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ఎమ్మెల్యే కీ.శే గుండెబోయిన రాంమూర్తి యాదవ్ విగ్రహ ఆవిష్కరణ

మిర్యాలగూడ అక్టోబర్ 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ డివిజన్ మాడ్గులపల్లి మండల కేంద్రంలో చలకుర్తి శాసనసభ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కీ.శే గుండెబోయిన రాంమూర్తి యాదవ్ విగ్రహాన్ని సిఎల్పి మాజీ నాయకులు, మాజీ మంత్రి, రామ్మూర్తి మిత్రుడు కుందూరు జానారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో నాగార్జున సాగర్, మిర్యాలగూడ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్,ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జడ్పి మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి బిఆర్ఎస్ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,కాంగ్రెస్ నాయకులు పగిడి రాంలింగయ్య యాదవ్, గోపగాని మాధవి, డి.స్కై ల్యాబ్ నాయక్, పొదిలి శ్రీనివాస్, మాలి కాంతారెడ్డి, అంబటి సోమయ్య, కుటుంబ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు వారికి ఘన నివాళులు అర్పించి వారి సేవలను స్మరించుకున్నారు.



## బీజేపీ నాయకులు మల్లెల నర్సింగ్ రావు కూతురు వివాహానికి హాజరైన పలువురు ప్రముఖులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 26... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు కుమార్తె దివ్య వివాహం ఆదివారం నాగోల్ లోని శుభమ్ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహానికి కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి, మాజీ మంత్రి దానం నాగేందర్, నాయకులు అద్దంకి దయాకర్,జేఏసీ నాయకులు నల్లరాధ కృష్ణ, జేఏసీ నాయకులు విజయ్ కుమార్ తో పాటు పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గోరక్షక్ సోను సింగ్ పై తుపాకీతో కాల్చిన ఎంఐఎం గుండా ఇబ్రహీంను వెంటనే అరెస్టు చేయాలి

### బిజెపి రాయికల్ పట్టణ శాఖ డిమాండ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 26 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి మాట్లాడుతూ ఇటీవలే హైదరాబాదు సమీపంలోని ఘట్కేసర్ దగ్గర అక్రమంగా గోవులను కబేలాలకు తరలిస్తున్న ఎంఐఎం పార్టీకి చెందిన ఇబ్రహీం అనే వ్యక్తుల నుండి గోవులను రక్షించడానికి అక్రమంగా గోవులను తరలిస్తున్న లారీలను ఆపి గోవులను రక్షించే ప్రయత్నం చేసిన సోను సింగ్ అలియాస్ ప్రశాంత్ పై ఎంఐఎం గుండాలు ఇబ్రహీం అనే వ్యక్తి తన వద్ద అక్రమంగా ఉంచుకున్న తుపాకీతో సోను సింగ్ అలియాస్ ప్రశాంత్ పై తుపాకీతో కాల్చడమే కాకుండా తీవ్రంగా గాయపరచడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టం ప్రకారం అక్రమంగా గోవులను తరలించరాదని అట్టి గోవులను రక్షించడానికి కొందరు యువకులు గోవులను రక్షించే క్రమంలో ఇలాంటి ఎంఐఎం గూండాలు విచక్షణారహితంగా అక్రమంగ ఆయుధాలతో కాల్చడం శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని మరి అలాంటి గోరక్షకులపై యువకులపై రక్షణ కల్పించాల్సిన బాధ్యత స్థానిక ప్రభుత్వాలది, పోలీసు యంత్రంగాలపైన ఉంటుంది. కాబట్టి ఇటువంటి గుండాలను వెంటనే పట్టుకొని అరెస్టులు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా



రాయికల్ తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి లు కునరాపు భుమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీను, నాయకులు బోడుగం శ్రీకాంత్, సామల్ల సతీష్, చందా రమేష్, శ్రీ గద్దె సుమన్, కటకం కిషోర్, అందె శంకర్, దాసరి రవి, వాసం నరసయ్య, లక్ష్మీకాంతం, వాసం హనుమండ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడా కాంట్రాక్టర్ల ముక్త్ తెలంగాణ కావాలి... సబ్బండ వర్గాల కంట్రాక్టర్లను కాపాడుకుందాం

### మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు



మిర్యాలగూడ, అక్టోబర్ 26:- (వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్రంను ఏ లుతున్న తెలంగాణ యేతర బడా గుత్తదారులను పక్కన పెట్టి సబ్బండవర్గాల గుత్తేదారులను కాపాడుకుందామని తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు ఒక పత్రిక ప్రకటనలో అన్నారు. చిన్న చిన్న పనులు చేసే సబ్బండ వర్గాలగుత్తేదారుల బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు.మేఘ, రాఘవలకు దోచి పెట్టడం కాదుతెలంగాణ ఉద్యమ సమయం లో రాజశేఖర్ రెడ్డి సిఎం అయ్యాక కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మేఘ క్రిష్ణరెడ్డి రాంకీ అయోధ్యరాంరెడ్డి, సుబ్బరామిరెడ్డిలాంటికొద్ది మందికే పెద్ద పెద్ద పనులు దక్కాయన్నారు. ఆ సమయంలోనే తెలంగాణ సబ్బండ వర్గాల సకల జన చిన్న చిన్న గుత్తేదారులు ఉద్యమ సంస్థలకు వ్యక్తులకు తమకు తోచిన సహాయసహకారాలు అందించారు. ఉద్యమ%శీ%లో వాళ్ల వంతు నిర్వర్తించారు. చదివిన చదువులకు ఉద్యోగాలు రాక, వ్యవసాయం లాభసాటి గాక వృత్తులు దెబ్బ తిని చిన్న చిన్న పనులు చేసుకుంటూ బతుకుతున్నగుత్తేదారులుజితెలంగాణ వచ్చాక ఈ బడా బడా దోపిడిదారులు పోయి తమంతా పనులు చేసుకుంటామని ఆశపడ్డారన్నారు. పెద్ద సారు వాళ్లందరిని ఊరిచ్చి ఊరిచ్చి ఉబ్బిచ్చి ఉబ్బిచ్చి ఉద్యమ అవసరాలు తమ సొంత అవసరాలు తీర్చుకున్నాడన్నారు. అనేక బలి (ప్రాణ)దానాలు, అస్థి నష్టాలు అష్టకష్టాలు పడి పోరాడితెలంగాణ రాష్ట్రంగా తెచ్చుకుని ఉద్యమ నాయకుడినే సిఎం చేసుకున్నాకఅదే రాజశేఖర్ రెడ్డిలాగే ఈయన కూడా మేఘ కృష్ణారెడ్డి, జీవీపీర్ వీరారెడ్డి, లాంటి సీమాంధ్ర, రాఘవ పొంగులేటి శ్రీను లాంటి సీమాంధ్ర తెలంగాణ వ్యక్తులకు మైహోమ్, సి5, లాంటి తన కులపోల్ల కంపెనీలకే పెద్ద పెద్ద పనులు ఇచ్చాడన్నారు.బహుజన సబ్బండ వర్గాల గుత్తేదారుల పని పెన%శీ% మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయ్యిందన్నారు.రాజశేఖర్ గాని చంద్రశేఖర్ గాని వందమందిని కొట్టిని ఒక్కణ్ణి బతికించినట్లు వేలాది మందికి దక్కాల్సిన పనులు ఒక రిద్దరికే ఇచ్చి వీళ్ళ పొట్టలు గొట్టి వాళ్ల పొట్టలు నింపారన్నారు.మోడీనేమో దేశాన్ని ఆధాని అంబానీలకు అప్పగిస్తే చంద్రబాబు, చంద్రశేఖర్, జగన్, రేవంత్ లు తమ వంతుగా మేఘా, రాఘవ బ్రదర్స్ కే దోచి పెట్టారన్నారు. బినామీల సంగతి సరే సరిఇంత చేస్తే బ్రదర్స్ తమ పనులు చిన్న చిన్న ముక్కలు చేసి తెలంగాణ బహుజన చిన్న చిన్న గుత్తేదారులకు ఇవ్వడం వాళ్ళను రకరకాలు గా వేధించి సమయానికి డబ్బులు ఇవ్వక సతాయించి వాళ్ళను మధ్యలోనే పనులు వదిలి పోయేలా చేసి ఆ పనుల డబ్బులన్ని దోపిడి దారులే దొబ్బారన్నారు. కెసిఆర్ ఉద్దేశ పూర్వకంగానే పనులను పెద్దవిగాచేసి పెద్దవాళ్లకు ఇచ్చి గద్దలాగా తన వాటా తాను అధికారుల వాటా అధికారులు దొబ్బి మిగతావి మేఘాలు మింగా యన్నారు.మిషన్ భగీరదలో ప్రభుత్వమే ఇనుము పైపులు గుత్తేదారులకు అందిచ్చి పనులు చేయిస్తే వేలాది మంది బాగుపడేవాళ్ళన్నారు. అలా చేయకుండా ఇద్దరికే ఇస్తే వాళ్ళు మళ్ళా చిన్న చిన్న వాళ్ళకే తక్కువకు ఇచ్చి పని చేయిం చుకుని ఎక్కువ లాభపడ్డారన్నారు. ధనిక రాష్ట్రంలో రావు ప్రభుత్వం చిన్న చిన్న పనులు గుత్తేదారులకు ఇచ్చి బిల్లులు ఎగ్గొట్టిందన్నారు.రెడ్డిగారేమో మిగిలిన పనుల డబ్బులు ఆపి, రేండేళ్ళల్లో వీళ్ళు కొన్ని పనులు చేయించి ఇవ్వకుండా సతాయిస్తున్నారన్నారుఅదే మేఘ, రాఘవలకు మాత్రం ముందే అందిస్తున్నారన్నారు.పాత ప్రభుత్వం మన ఊరు మన బడి, ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకాల పేరుతో పనులు చేయించుకుని గుత్తేదారులకు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. కాని మెఘా వాళ్లకు బడుల్లో ఫర్నిచర్ (సామాగ్రి)పనులు ఇచ్చి వాళ్లకు దోచి పెట్టారన్నారు. పొంగులేటి సుధాకరరెడ్డి ఖమ్మం జిల్లాలో పంచిన గడియారాల్లోని డబ్బులు, తల్లి శ్రద్ధాంజలికిపత్రికల్లో ఇచ్చిన ప్రకట డబ్బులు ఇవన్ని తెలంగాణ గుత్తేదారులవి ప్రజలవన్నారు.దాదాపు నాలుగు వేల మంది గుత్తేదారులు ఇవ్వాళ చేసిన పనులకు డబ్బులు రాక నానా అవస్థలు పడుతున్నారన్నా రు.ప్రభుత్వమే కాకుండా జీవీపీఆర్, మేఘా, రాఘవ, కంపెనీలు చాలా మంది గుత్తేదారులకు కోట్ల రూపాయలు ఎగ్గొట్టా రన్నారు. ప్రభుత్వం వీళ్లకు ఇచ్చిన పనులు వీళ్లు సకాలంలో చేయలేక చిన్న చిన్న విభాగాలు చేసి చిన్న చిన్న వాళ్లకు ఇచ్చారన్నారు. వాళ్లకు డబ్బులు సమయానికి ఇవ్వక సతాయిస్తే కొంత మంది మధ్యలో పనులు వదిలేసి పోయారన్నారు, 50 శాతం మించి కూడా, వదిలేసిన వాళు ్ళన్నారన్నారు. ఇంకొందరు పనులు సక్రమంగా చేసినా డబ్బులు ఎగొట్టారన్నారు. ఇట్ల చాలా డబ్బులు మిగిలించుకు న్నారన్నారు.అందరూ కూడా తిరిగి ఇచ్చేయాలన్నారు.వెయ్యి మంది పొట్టలు కొట్టి ఒక్కని మేపడం కాదన్నారు.కెసిఆర్ ఒక్కడే పంట కోసుకు పోతేకాంగ్రెసోళ్ళు పరిగె ఏరుకుంటు న్నార న్నారు. సిఎం తమ్ముళ్లుమంత్రులు ఒక మంత్రి భార్య, ఇంకో మహిళా మంత్రి కుటుంబసభ్యులు ఇలా అందరూ పర్సంటేజ్ కి పనులు ఇస్తున్నారన్నారు. బిల్లులు చేస్తున్నారుపనులు పెంచాలి పంచాలన్నారు.బడా గుత్తేదారులను పక్కన పెట్టాలన్నారు .వాళ్ళ నుంచి చిన్న చిన్న గుత్తేదారులకు పనులు ఇప్పించాలన్నారు. పెండింగ్ లో వున్న బిల్లులను వెం టనే విడుదల చేయాలన్నారు.

## టాప్రా నూతన కమిటీ డివిజన్ అధ్యక్షుడిగా సత్యనారాయణ

మిర్యాలగూడ , అక్టోబర్ 26:-( వార్త మిర్రర్) తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ మిర్యాలగూడ డివిజన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా జీ. సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా పి రామవతారం, ఆర్.జ్ఞానేశ్వర్ రెడ్డి స్వరూప రాణి, ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగా ఎం లక్ష్మీనారాయణ పి మాధవరెడ్డి వై దుర్గారాణి కోశాధికారిగా కేశవులు కార్యవర్గ సభ్యులుగా ఈ వెంకటరమణారెడ్డి, ఇజాజ్ అహ్మద్, రామ్ చంద్రు, ఏం రేణుక, నాగువంచ నరసింహారావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు, ఆల్ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. సంఘం బలోపేతానికి పాటు పడతానని చెప్పారు. తనను ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.రిటైర్డ్ పర్సన్స్ మిర్యాలగూడ డివిజన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడుగా జీ. సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా పి.రామవతారం, ఆర్.జ్ఞానేశ్వర్ రెడ్డి, స్వరూపరాణి, ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగా ఎం.లక్ష్మీనారాయణ పి.మాధవరెడ్డి వై



దుర్గారాణి కోశాధికారిగా కేశవులు కార్యవర్గ సభ్యులుగా పి.వెంకటరమణారెడ్డి, ఎజాజ్ అహ్మద్, రాంచంద్రు, ఎం.రేణుక, నాగువంచ నరసింహారావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు, ఆల్ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సంఘం బలోపేతానికి పాటు పడతానన్నారు. తనను ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మియాపూర్ లో కమ్మ సంఘం 29 వ కార్తీకమాస వనభోజన మహోత్సవం..



మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్ లో జరిగిన కమ్మ సంఘం పఠాన్ చెరువు, బి.హెచ్.ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కు చెందిన వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్మ సంఘం 29 వ కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్ , సీనియర్ నాయకులు బండి రమేష్ , కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , నార్నె శ్రీనివాసరావు ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇది ఒక శుభపరిణామం అని,కమ్మ సంఘం సభ్యులు ఐక్యత గా ఉండాలి. కమ్మ సంఘం సభ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని పి ఎ సి చైర్మన్



గాంధీ తెలియచేసారు. అదేవిధంగా కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కార్తీక మాస వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒకే చోట చేరుకుంటామని, సమాచార మార్పిడి వీలుగా ఉంటుంది అని, అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది అని, ఒక కుటుంబంగా మెలుగుతామని గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు, బి.హెచ్.ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ లయన్ ఘట్టమనేని బాబు రావు, చంద్రమౌళి , కొల్లి వెంకటేశ్వర రావు, రావి పాపారావు, శివ కోటేశ్వరరావు, రాజా, సత్య , బి ఎల్ వి కుటుంబ రావు, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ మేళా....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందడిగా సాగుతుంది .ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ కాటేజీ , గవర్నమెంట్ అఫ్ గుజరాత్ గుజరాత్ రాష్ట్రం నుండి విచ్చేసిన 80 చేనేత హస్త కళాకారులూ చేనేత హస్తకళా కళాకారులు తమ ఉత్పత్తులను సందర్శకుల కోసం అందుబాటులో ఉంచారు. అద్దాల సంచులు, బట్టలు, చీరలు, కాచ్వర్క్ చేసిన చీరలు, డ్రెస్ మెటీరియల్స్, చెక్క తో తయారు చేసిన గృహాలంకారాలు, మడ్ మిర్రర్ వర్క్, పటోళ్ల చీరలు, తంగలియా చీరలు, చున్నీలు, బ్లాక్ ప్రింటింగ్ మెటీరియల్స్ సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. . చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి జయలక్ష్మినారాయణన్ స్కూల్ అఫ్ డాన్స్ ఫౌండర్ శ్రీమతి జయలక్ష్మి అగ్ర బృందం "దేవయాత్ర" దేవాలయాల కథలతో తీర్థయాత్ర ప్రయాణం ని భరతనాట్య ప్రదర్శన ద్వారా కళాకారులూ కళ్ళకు కటెటట్టు చూపించారు. "సురభి డ్రామా థియేటర్" శ్రీ సురభి జయానంద్ బృందం "మాయాబజార్" నాటకం సందర్శకులను



ఎంతగానో ఆకట్టుకున్నది . లక్ష్మణ కుమారుడి అల్లరి, ఘటోత్కచుడి మాయలు , శిశిరేఖ పరిణయం ప్రతి ఒక్క సన్నివేశాలు సందర్శకులను ఆకట్టుకున్నవి.

# వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలి

**హక్కుల కోసం పెన్షనర్లు పోరాటం చేయాలి**

**పెన్షనర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ**

మిర్యాలగూడ అక్టోబర్ 26:-( వార్త మిర్రర్)

పెన్షనర్లకు అన్యాయం చేసే వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. అరుణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ భవనంలో ఆ సంఘం డివిజన్ మహాసభ డివిజన్ అధ్యక్షులు జి.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026 జనవరి 1 నుండి కేంద్ర ప్రభుత్వం పాత పెన్షన్ దారులకు బెనిఫిట్స్ ఇవ్వకుండా కొత్తగా రిటైర్మెంట్ అయిన వారికి మాత్రమే బెనిఫిట్ ఇస్తామని వ్యాలిడేషన్ చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. ఈ చట్టం వల్ల పాత పెన్షన్ దారులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎస్ పెన్షన్ దారులకు కనీస వేతనం 9వేలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ యాక్ట్ మే 2025ను కేంద్రం వెంటనే రద్దు చేయాలన్నారు. ఈపీఎస్ పెన్షన్ దారులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. గ్రాడ్యూటీని కేంద్రం చెల్లిస్తున్న మాదిరిగా రూ.20 లక్షలు చెల్లించాలని సూచించారు. సివిపి మినహాయింపులను 12 సంవత్సరాలకు కుదించాలన్నారు. రూ.398లు వేతనంతో పనిచేసిన టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇచ్చి పెన్షన్ బెనిఫిట్స్



ఇవ్వాలన్నారు. ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులను చెల్లించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలకు పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వాడపల్లి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు పరిమి రామావతారం, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, జి రామచంద్రరావు, లక్ష్మీనారాయణ, రమణారెడ్డి, సత్యనారాయణ రావు, కేశవులు పాల్గొన్నారు.

# కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం..

**పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,గడ్డం వివేక్ , వి హనుమంత రావులు**





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ లోని మినర్వ హెూటల్లో ఆదివారం కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి , మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. కష్టపడే వ్యక్తి, ప్రజలకు సేవ చేసే నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, కాపు సోదరులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తారని . విద్యార్థి నాయకుల నుండి మేము ఈ స్థాయికి ఎదిగామని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని .కష్టపడి పని చేస్తే గుర్తింపు ఉంటుందని అన్నారు. కాపు సంఘం నాయకులు మిరియాల రాఘవరావు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాబోయే కార్పొరేటర్ ఎన్నికలలో ప్రత్యేకంగా స్థానాలు కల్పించాలని అడిగారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని కార్పొరేటర్ ఎన్నికలలో ఆకాశం కల్పిస్తామని మంత్రి అన్నారు. మంత్రి వెంకటస్వామి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జూబ్లీ సూపర్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవును గెలిపించాలని కోరారు. కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాఘవరావు మాట్లాడుతూ. అందరం కలిసికట్టుగా నవీన్ యాదవును గెలిపించుకుంటామని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఏడు డివిజన్లో కాపులు ఉన్నారని అందర్నీ కలుపుకుంటూ పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు మిరియాలప్రీతం, పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్, శ్రీరామ్, రమేష్ నాయుడు, శ్యామ్, కొండాపూర్ కాపు సంఘం అధ్యక్షులు కత్తుల శివకుమార్ కాపు సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్లే ఫర్ పింక్...

**క్యాన్సర్ రోగుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీ ప్రారంభం..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నగరంలోని పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్లోని ఎ జోన్లో ప్లే ఫర్ పింక్ అనే పేరుతో వినూత్నమైన బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో మొత్తం 10వేల మందికి క్యాన్సర్ పరీక్షలు చేయాలని ఈ ఏడాది ఆరంభంలో నిర్ణయించుకోగా, ఇప్పటికి 2వేల పరీక్షలు పూర్తయ్యాయి. ఇందులో ప్రధానంగా మహిళలకు రొమ్ముక్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్పై అవగాహన పెంచేందుకు ప్లే ఫర్ పింక్ అనే పేరుతో ఈ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. దీంతోపాటు క్యాన్సర్ రోగులు, వారి బంధువుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీని కూడా ప్రారంభించారు. క్యాన్సర్ రోగులకు తగిన మద్దతు లభించడం లేదు. వారికి చికిత్స గురించిన అనుమానాలున్నా, ఆర్థిక సమస్యలున్నా, లేదా భావోద్వేగపరంగా ఏమైనా మానసిక ఇబ్బందులున్నా వాటి గురించి సరిగా చెప్పేవారే ఉండట్లేదు. అందుకే హీలింగ్ ఆర్బిట్ అనేది వారందరికీ ఉమ్మడిగా ఉండే వర్చువల్ కమ్యూ నిటీ. ఇది ఎంతగానో ఉపయోపడుతుంది. ఇందులో క్యాన్సర్ రోగులు, వారి బంధువులు ఎవరైనా చేరొచ్చు. వారి వారి అభిప్రాయాలు, అనుభవాలు పంచుకోవచ్చు. చికిత్స పరంగా గానీ, మానసిక పరంగా గానీ ఏమున్నా ఇందులో ఒకరితో ఒకరు చెప్పుకోవచ్చు. ఎవరికైనా ఏమైనా సాయం కావాలని ఇందులో అడిగినా అది అందించే ప్రయత్నం ఆస్పత్రి తరపు నుంచి చేస్తారు. నాలుగు 'సి'ల ఆధారంగా క్యాన్సర్పై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆస్పత్రి వర్గాలు భావిస్తున్నాయి. అవి.. క్లినీషియన్స్, కాలేజెస్, కార్పొరేట్, కమ్యూనిటీ. ఈ నాలుగు వర్గాలు సమాజంలోని నాలుగు ప్రధాన రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి కాబట్టి, వీళ్ల ద్వారా సమాజం నలుమూలలకు చేరుకుని అందరికీ క్యాన్సర్పై అవగాహన కల్పించాలని నిర్ణయించారు. అందుకోసం ప్లే ఫర్ పింక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ నాలుగు రంగాల ప్రముఖులనే ఎంచుకున్నారు. క్లినీషియన్స్ తరపున పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్. రఘురామిరెడ్డి, కాలేజెస్ తరపున ప్రజ్ఞ డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్ చారి, కార్పొరేట్ తరపున స్మార్ట్ ఐఎంఎస్ ఇంక్. హెచ్ఆర్ విభాగం వైస్ ప్రెసిడెంట్




చైతన్య కాంతి, కమ్యూనిటీ తరపున అమీన్పూర్ మండల్ పద్మసాలి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్లే ఫర్ పింక్ ప్రధాన ఉద్దేశమిదీ..క్యాన్సర్ చికిత్సలను అందరికీ అందుబాటులో ఉండేలా, వీలైనంత తక్కువ ఖర్చుతో అందించేలా, అంతర్జాతీయ స్థాయి చికిత్స ప్రమాణాలు పాటించేలా చేసే ఉద్దేశంతో, దాని గురించి అందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. పై హెల్త్ ఆస్పత్రిలో క్యాన్సర్ చికిత్సలకు సాక్ష్యాల ఆధారిత ప్రోటోకాల్స్, అత్యాధునిక టెక్నాలజీలు, రోగి ఆధారిత విధానాలు పాటిస్తున్నారు. అనుభవజ్ఞులు, నిపుణులైన ఆంకాలజిస్టులు, అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన ఫలితాలపై దృష్టితో ప్రతి ఒక్క రోగికీ అందుబాటులోనే అంతర్జాతీయ స్థాయి క్యాన్సర్ చికిత్సలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు, భాగస్వాములు, అతిథులు అందరికీ కృతజ్ఞతలు. ప్లే ఫర్ పింక్ అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంటు మాత్రమే కాదని, క్యాన్సర్పై అవగాహనకు ఇదొక వేదిక అని తెలియజేసిన ప్రతి ఒక్కరికీ పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ చైతన్య స్కూల్ సీజ్...విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న అధికారులు.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయబడటంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. "భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లిలోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్నే టార్గెట్ చేస్తున్నారు?" అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు.

## సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి చెప్పాలి.....

ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?" అని వారు ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోంది" అని పేర్కొన్నారు. "ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి గారు వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్ను రద్దు చేయాలి. లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం" అని హెచ్చరించారు. సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని




తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు. "ప్రశాంతి గారూ, అక్రమ నిర్మాణాలపై చూపే కఠినత్వం విద్యార్థులపై చూపొద్దు. స్కూల్ భవనం కూలిపోలేదు, కానీ మీ నిర్లక్ష్యంతో పిల్లల ఆశలు మాత్రం కూలిపోతున్నాయి. పిల్లల భవిష్యత్తును అధికారుల అజాగ్రత్తకు బలిచేయొద్దు వెంటనే చర్య తీసుకోవాలని తల్లిదండ్రులు కోరారు..



# మాదక ద్రవ్యాలకు, గంజాయి, మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలి

మిర్యాలగూడ అక్టోబర్ 26:- (వార్త మిర్రర్) ప్రజలు ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని టూ టౌన్ ఎఎస్ఐ ఎం.ఎ.ఘఫార్ కోరారు. స్థానిక ఎన్ఎస్పి క్యాంపులో రాజీవ్ స్టేడియం ముందు ప్రజలు, యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తుపదార్థాలకు బానిసై ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్ట పోవద్దన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు ఎవరైనా విక్రయిస్తే, వినియోగిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. మత్తు రహిత మిర్యాలగూడగా తీర్చి దిద్దెందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ డి.భిక్కునాయక్, కానిస్టేబుల్ కళ్యాణ్ పాల్గొన్నారు.



# మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కు విశేష స్పందన

తార్నాక, వార్త మిర్రర్ 26 అక్టోబర్... మెడికవర్ హాస్పిటల్ సికింద్రాబాద్ వారు తార్నాక లోని కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఆదివారం ఉచిత మెగా హెల్త్ చెక్-అప్ క్యాంప్ ను తార్నాక కమ్మవారి సేవా సంఘం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, స్ట్రీట్ నం.1, కిమ్టీ కాలనీ, తార్నాక లో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రజల్లో నిరోధక వైద్యం ప్రాముఖ్యత పై అవగాహన కల్పించడం మరియు పలు సాధారణ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే అవకాశాన్ని కల్పించడం లక్ష్యంగా చేపట్టబడింది. ఈ క్యాంప్లో హైట్, వెయిట్, బీపీ, షుగర్, అల్ట్రాసౌండ్ స్క్రీనింగ్, డాక్టర్ కన్సల్టేషన్ వంటి పలు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి.ఈ హెల్త్ క్యాంప్లో మెడికవర్ హాస్పిటల్ కి చెందిన సీనియర్ వైద్య నిపుణులు డా. సుజాత ఆర్, డా. సత్య ప్రకాష్, డా. పవన్ కె.ఏ., డా. శ్రీనివాస్ రావు డి, డా. సమ్రీన్ టీ, డా. రవి శంకర్ మరియు డా. శ్రవణ్ డి సేవలు అందించారు.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధి మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం మరియు సురక్షిత జీవనానికి నిరోధక వైద్యం చాలా ముఖ్యమని మేము విశ్వసిస్తున్నాము. ఈ ఉచిత మెగా క్యాంప్ ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకొని, నిపుణుల సలహా పొందడం పట్ల సంతోషంగా ఉంది. సమయానికి వ్యాధులను గుర్తించడం ద్వారా ఆరోగ్య ఫలితాలను గణనీయంగా మెరుగుపరచుకోవచ్చు" అని తెలిపారు.

# నేడు ఈరన్ శారద దశదినకర్మ....



మాదాపూర్ వార్త మిర్రర్ : శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ కు చెందిన ఈరన్ శారద గారి అను వ్యక్తి 19-10-2025 నాడు మరణించారు. కాగా నేడు తేదీ 27-10-2025 సోమవారం నాడు మధ్యాహ్నం 12:30 నీ "ల కు తాను దశదినకర్మ కార్యక్రమాన్ని మాదాపూర్ లో నీ మా గృహ స్థలం నందు కార్యస్థలం జరుగు తుందని ఈరన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తెలిపారు.





# హస్త కళలను పరిశీలించిన నార్వే దేశీయుడు

**1. కొయ్యలగూడెం లో ప్రకృతి రంగుల అద్దకాన్ని పరిశీలిస్తున్న నార్వే దేశీయుడు లాస్ నీల్సన్, ఫ్యాషన్ డిజైనర్ స్వాతి భింతే**

**2. మల్కాపురంలో ప్రాచీన హస్తకళల వస్త్రాలను పరిశీలిస్తున్న**

**3. మల్కాపురం లో వెదురుతో తయారుచేసిన వస్తువులను పరిశీలిస్తున్న నార్వేదేశీయుడు**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 26

ప్రకృతి రంగుల చేనేత వస్త్రాలు, ప్రాచీన హస్తకళలు, వెదురుతో తయారుచేసిన వస్తువులు అద్భుతంగా ఉన్నాయని నార్వేకి చెందిన లార్స్ నీల్సన్, ఫ్యాషన్ డిజైనర్ స్వాతి బింటే ప్రశంసించారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లో జాతీయ పురస్కార గ్రహీత దుద్యాల శంకర్ ఇంటిని సందర్శించారు. ప్రకృతి నుంచి సేకరించిన మూలికలతో వస్త్రాలకు రంగులు ఆద్దే ప్రక్రియను, మగ్గంపై వస్త్రాలను నేసే విధానాన్ని వారు పరిశీలించారు. దండు మల్కాపురంలోని టెక్స్టైల్ పార్కులో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి నెలకొల్పిన హస్తకళల వర్క్ షాప్ మినీ క్రాఫ్స్ ను సందర్శించారు. ప్రాచీన చేనేత హస్తకళలైన బాతిక్ బ్లాకు స్క్రీన్ టై అండ్ డై పద్ధతుల్లో నేటి తరానికి అనుగుణంగా తయారు చేస్తున్న కాటన్ వస్త్రాలను పరిశీలించారు. మరుగున పడిపోతున్న ప్రాచీన కళలను వెలికి తీసి పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తున్న కృష్ణమూర్తిని వారు అభినందించారు. వెదురుతో ఇళ్లను నిర్మించడంతోపాటు వివిధ రకాలుగా కళాకారుడు శ్రవణ్ తయారుచేసిన వినిమయ వస్తువులను వారు పరిశీలించారు. ప్రకృతికి నష్టం కలిగించకుండా చెట్లను నరకకుండా వెదురుతో నిత్యవసర వస్తువులు కళాఖండాలు సృష్టిస్తూ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్న శ్రవన్ ను వారు అభినందించారు.